నవీన్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

రైతు మృతి ప్రభుత్వ హత్యే..

- సాగునీరు అందించడంలో చేతులెత్తేసిన కాంగ్రెస్
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ■ రూ. 25 వేల ఆర్థిక సాయం

నల్లబెల్లి, మార్చి 28: మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను అరిగోస పెడుతున్నదని, రైతు మృతి ప్రభుత్వ హత్యేనని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆసరవెల్లి గ్రామానికి చెందిన రైతు నునావత్ నవీన్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా, గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పెద్ది పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా రూ. 25 వేల ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాగునీటితో పాటు సరిపడా విద్యుత్ అందక పంటలు ఎండిపోయి రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని ధ్వజమెత్తారు. రైతులకు సాగునీరందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు.

రేవంత్‌రెడ్డిది దిక్కుమాలిన పాలన

సీఎం రేవంత్‌రెడ్డి దిక్కుమాలిన పాలన అందిస్తూ సాగు, తాగునీరందించలేమని ప్రకటనలు చేయడం బాధాకరమని పెద్ది విమర్శించారు. అడుగంటిన బోర్లు, బావులు, కాలిపోతున్న వ్యవసాయ విద్యుత్ మోటర్లతో రైతులు అప్పులపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు, ప్రజలకు భరోసా కల్పించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుండడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అన్నదాతల ఉసురు ఊరికే పోదన్నారు. సీఎం స్పందించి రాజకీయాలకతీతంగా పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ. 25 వేల చొప్పున పరిహారం అందించాలని కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, నాయకులు పాలెపు రాజేశ్వర్‌రావు, కోటి లింగాచారి, మోహన్‌రావు, మాజీ సర్పంచ్ ఎల్ తిరుపతినాయక్ పాల్గొన్నారు.

జాతీయ సదస్సుకు డాక్టర్ కూరపాటి రమేశ్

నయీంనగర్, మార్చి 28 : ఈ నెల 29,30న ఢిల్లీలో నిర్వహించనున్న యంగ్ హిస్కాన్ జాతీయ వైద్య సదస్సుకు హాజరుకావాలని డాక్టర్ కూరపాటి రమేశ్‌కు ఆహ్వానం అందింది. అడ్వాన్స్‌డ్ లాపరోస్కోపిక్ ఆపరేషన్స్ సామాన్యులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఈ కాన్ఫరెన్స్‌లో కొత్త ఆవిష్కరణలు జరుగుతాయని ఆయన తెలిపారు. నూతన వైద్య విధానంపై ఆయన మాట్లాడనున్నారు. ఈ సందర్భంగా రమేశ్‌కు ఐఎంఏ ప్రతినిధులు, వరంగల్ జిల్లా, తెలంగాణ సర్జికల్ అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.



డాక్టర్ కూరపాటి రమేశ్

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏసీపీ

కమలాపూర్, మార్చి 28 : మండలంలోని కమలాపూర్, ఉప్పల్, కన్నూరు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను కాజీపేట ఏసీపీ పుప్పాల తిరుమల్ గురువారం పరిశీలించారు. కేంద్రాల్లో ప్రహరీ, గేట్, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా వంటి వసతులు ఉండేలా చూసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం పీఎస్‌లో రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట సీఐ హరికృష్ణ ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు

- హనుమకొండ జిల్లాలో 146 కేంద్రాలు
- ఏప్రిల్‌లో ప్రారంభించాలి
- గడువులోగా సీఎంఆర్ పూర్తి చేయాలి
- కలెక్టర్ సిక్తా పట్నాయక్

సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, మార్చి 28 : హనుమకొండ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పాటు ఏప్రిల్‌లో కేంద్రాలను ప్రారంభించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ కలెక్టరేట్‌లో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏప్రిల్ 1న జిల్లాలోని ప్రతి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించాలన్నారు. ఎన్నికల నియమావళి మేరకు ప్రారంభోత్సవాలు చేపట్టాలని సూచించారు. మే నెల వరకు కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, వైద్య సదుపాయం కల్పించాలని ఆదేశించారు. వేసవికాలం దృష్ట్యా నీడ ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 146 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఐదు రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయని తెలిపారు. కల్లాల వద్దే ధాన్యం ఆరబోసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

తాగునీటి సమస్యలు రాకుండా చూడాలి

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో గ్రామీణ తాగునీటి సరఫరాపై సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, జడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో లక్ష్మీ రమాకాంత్, మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేశం, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈలు సునీత, శ్వేత పాల్గొన్నారు.

శిక్షణలో మాస్టర్ ట్రైనర్ల పాత్ర కీలకం..

ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఇచ్చే శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ల పాత్ర కీలకమని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు హనుమకొండలోని చైతన్య డిగ్రీ కళాశాలలో మార్చి 31, ఏప్రిల్ 1, 2 తేదీల్లో, పరకాల నియోజకవర్గానికి సంబంధించి ఏప్రిల్ 1, 2 తేదీల్లో పరకాలలోని పాలిటెక్నిక్ కళాశాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. రెండు నియోజకవర్గాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్లకు భాస్కర్ రెడ్డి శిక్షణ ఇచ్చారు. డీఆర్వో గణేశ్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేశ్, నారాయణ, డీఈవో అబ్దుల్ హై, మాస్టర్ ట్రైనర్లు సుధాకర్‌రెడ్డి, కుమార్, నరేందర్‌రెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి

కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మిల్లర్లు రోజువారీ లక్ష్యాన్ని పూర్తి చేస్తేనే నిర్దేశించిన గడువులోగా సీఎంఆర్ పూర్తి చేయొచ్చన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి సూచించారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మి, డీఆర్డీవో నాగపద్మజ, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డీఎం మహేందర్, డీసీవో నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ జేడీ రవీందర్ సింగ్, ఏడీఏ దామోదర్‌రెడ్డి, ఏసీఎస్‌వో నరసింహారావు పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్య

రవి (ఫైల్)

ఖిలావరంగల్, మార్చి 28: ఆర్థిక ఇబ్బందులు తాళలేక జూనియర్ అసిస్టెంట్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చింతలపల్లి-వరంగల్ రైల్వేస్టేషన్ల మధ్య జరిగింది. జీఆర్పీ సీఐ నరేశ్ కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలకేంద్రానికి చెందిన రావుల రవి(57) జనగామ కలెక్టరేట్‌లోని పంచాయతీరాజ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. అతడికి భార్య పుష్పలీల, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నాడు. ముగ్గురు కూతుళ్ల వివాహాలు జరిపించిన తర్వాత ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. దీంతో మనస్తాపానికి గురై ధర్మారం గ్రామ సమీపంలో రైలు పట్టాలపై పడుకొన్నాడు. ఈ క్రమంలో రైలు అతడి పైనుంచి వెళ్లడంతో తల, మొండం వేర్వేరుగా పడిపోయాయి. మృతుడి వద్ద లభించిన మొబైల్ ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని ఎంజీఎం దవాఖాన మార్చురీకి తరలించి, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సీఐ వెల్లడించారు.

అధికారులతో మాట్లాడుతున్న గ్రేటర్ కమిషనర్

ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

కాశీబుగ్గ, మార్చి 28: వచ్చే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణను దృష్టిలో పెట్టుకొని గురువారం ఎనుమాముల మార్కెట్‌లోని ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ను ఎన్నికల అధికారి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే పరిశీలించారు. వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నేతృత్వంలో వచ్చే నెల 3న మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేయడం, 4న గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా వేర్ హౌస్ గోడౌన్ నుంచి మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్‌రూమ్ గోడౌన్ నంబర్ 11 స్థితిగతులతోపాటు సీసీ కెమెరాల ఏర్పాటు, ఫైర్ అలారం, ఫైర్ భద్రత పరికరాలు అమర్చడం, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను పరిశీలించి సూచనలు చేశారు. ఆమె వెంట వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, డీటీ సుభాన్, ఆర్ఐ జలపతిరెడ్డి ఉన్నారు.

మతతత్వ శక్తులకు అడ్డుకట్ట వేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి భిక్షపతి

శాయంపేట, మార్చి 28 : త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ శక్తులకు అడ్డుకట్ట వేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. మండలంలోని మాందారిపేట శివారులోని గుడిసెవాసుల కాలనీలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో జాతీయ, రాష్ట్ర స్థాయిలో వామపక్ష భావాలు కలిగిన వారిని ఎన్నుకుని మతతత్వ శక్తులను ఓడించాలన్నారు. 15 నెలలుగా గుడిసెలు వేసుకుని జీవిస్తున్న వారికి శాశ్వత పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సీపీఐ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, రాంబాబు, రాములు పాల్గొన్నారు.

రూ. కోటి దాటిన మల్లన్న ఆదాయం

ఐనవోలు, మార్చి 28: ఐనవోలు మల్లికార్జునస్వామి ఆదాయం రూ. 1,21,21,396 సమకూరినట్లు ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు గురువారం తెలిపారు. హుండీలు, టిక్కెట్ల ద్వారా ఆదాయం వచ్చిందన్నారు. హుండీల లెక్కింపులో ఎండోమెంట్ నుంచి జీ సంజీవరెడ్డి, ఏఆర్ఐ మల్లయ్య, హెడ్ కానిస్టేబుల్ రఘునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

కమలాపూర్, మార్చి 28 : పీఏసీఎస్ సంఘం సర్వసభ్య సమావేశం చైర్మన్ పేరాల సంపత్‌రావు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సౌకర్యం కోసం గూడూరు, వంగపల్లి గ్రామాల్లో ధాన్యం నిల్వల కోసం గోడౌన్లు, గూడూరులో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టేందుకు తీర్మానం చేశామన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు సత్యనారాయణరావు, రమేశ్, ఎడ్వర్డ్, కుమారస్వామి, యాదగిరి, సురేందర్, సీఈవో చోటేమియా పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



పూజారి శంభుప్రసాద్

నయీంనగర్, మార్చి 28 : వ్యక్తి అదృశ్యమైన ఘటన కేయూసీ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. గోపాలపురం జవహర్ కాలనీకి చెందిన పూజారి శంభుప్రసాద్(48) బుధవారం నుంచి కనిపించడం లేదు. అతడికి ఇటీవల బ్రెయిన్ సర్జరీ జరిగిందని తెలిపారు. తెలుపు రంగు చొక్కా, ప్యాంట్ ధరించినట్లు తెలిపారు. సమాచారం తెలిస్తే 8712685004 నంబర్‌కు సంప్రదించాలని ఎస్సై కోరారు.

శిలాఫలకాలపై చీరె ముసుగు తొలగింది

'నమస్తే' కథనానికి స్పందన

శిలాఫలకానికి చీరలను తొల గించి పేపర్లు అతికిస్తున్న దృశ్యం

శాయంపేట మార్చి 28 : మండలంలోని పత్తిపాక గ్రామంలో అభివృద్ధి పనుల శిలాఫలకాలకు ఎన్నికల కోడ్ నేపథ్యంలో బతుకమ్మ చీరెలను కట్టిన వైనంపై 'శిలాఫలకాలకు చీరెకట్టు' శీర్షికన గురువారం 'నమస్తే'లో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. కాగా, స్పందించిన అధికారులు శిలాఫలకాలకు కట్టిన బతుకమ్మ చీరెలను తొలగించారు. అయితే కవర్లు కాకుం డా పేపర్‌ను శిలాఫలకంపై అంటించారు.

31న స్కాలర్‌షిప్ టెస్ట్

నర్సంపేట, మార్చి 28: పట్టణంలోని గీతాంజలి డీజీ స్కూల్‌లో ఈ నెల 31న స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహించనున్నట్లు చైర్మన్ వేములపల్లి సుబ్బారావు తెలిపారు. స్కాలర్‌షిప్ పరీక్ష కోసం 3 నుంచి 10వ తరగతి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పరీక్షలో 70 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు రూ. 10 వేల స్కాలర్‌షిప్ అందిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే పిల్లలు గీతాంజలి పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

పత్తి మొదళ్ల యాజమాన్యంపై అవగాహన

కాశీబుగ్గ, మార్చి 28: వరంగల్‌లోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో గురువారం పత్తి మొదళ్ల యాజమాన్యంపై పత్తి పరిశోధన విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఆర్ డాక్టర్ ఉమారెడ్డి మాట్లాడుతూ పత్తి మొదళ్లు కాల్చడం ద్వారా కలిగే అనర్థాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడమే కాకుండా రైతుల సందేహాలను నివృత్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రాములు, డాక్టర్ ఓం ప్రకాశ్, డాక్టర్ ప్రశాంతి, అశ్విని, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరించరూ..

చెన్నారావుపేట, మార్చి 28: లింగగిరిలో విద్యుత్ సరఫరా లేక మూతబడిన వాటర్ ప్లాంట్‌ను వెంటనే పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. బాల వికాస్ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌కు విద్యుత్ బకాయిలు చెల్లించలేదని అధికారులు కరెంట్‌ను నిలిపివేశారు. ప్లాంట్ మూతబడి మూడు రోజులు గడుస్తున్నా అధికారులెవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. వేసవి దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అధికారులు స్పందించి ప్లాంట్‌ను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌గౌడ్

సంఘం అభివృద్ధికి సభ్యులు తోడ్పడాలి

ఎల్కతుర్తి, మార్చి 28 : ఎల్కతుర్తి విశాల సహకార సంఘం అభివృద్ధికి సభ్యులు తోడ్పాటు అందించాలని కేడీసీసీ డైరెక్టర్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్ కోరారు. సంఘం సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. సంఘం లావాదేవీలను ఇన్‌చార్జి సీఈవో తిరుపతి చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంఘంలో 5339 సభ్యులున్నారని, రూ.కోటీ 50లక్షల నిల్వలు ఉన్నట్లు తెలిపారు. బస్టాండ్ ఏరియాలో భూమి కొనుగోలు చేసి సంఘ ఫర్టిలైజర్‌ను నడిపేందుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. సంఘంలోని 1,250 మంది రైతులకు రూ. 6 కోట్ల రుణాలను అందించినట్లు వెల్లడించారు. రైతులు సకాలంలో రుణాలను రెన్యువల్ చేసుకుంటే రూ. 60 పైసల వడ్డీ పడుతుందని, లేకుంటే రూ. 1.20 పైసల అదనపు వడ్డీ పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, సభ్యులు బరీదుల రాజిరెడ్డి, లోకిని సూరయ్య, మండ పోచయ్య, కాగితాల శ్రీనివాస్, ఎం మహేందర్ పాల్గొన్నారు.

కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు

న్యూశాయంపేట, మార్చి 28 : గ్రేటర్ పరిధిలోని 31వ డివిజన్ న్యూశాయంపేటలోని పద్మశాలీ భవన్, రాసమల్ల వాడ ప్రాంతాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గురువారం పద్మశాలీ భవన్ ప్రాంతానికి చెందిన శరణ్య (10), రాసమల్ల వాడకు చెందిన పలబిందల కనకలక్ష్మి (65) దుర్గారాజు (30)పై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి. స్థానికులు వీరిని దవాఖానకు తరలించారు. కుక్కలను బంధించాలని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్‌ను కార్పొరేటర్ ఎం రాజు ఆదేశించారు. గ్రేటర్ కార్పొరేషన్ సిబ్బంది కుక్కలను బంధించి గుట్ట ప్రాంతానికి తరలించినట్లు కరుణాకర్ తెలిపారు.

మద్యం షాపులపై దాడులు

నయీంనగర్, మార్చి 28: మద్యం షాపులపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. కేయూసీ పోలీసు స్టేషన్ పరిధిలోని సుబ్బయ్యపల్లికి చెందిన ఆడెపు సంపత్ నిరూప్‌నగర్‌తండా వద్ద మద్యం అమ్ముతున్నారనే సమాచారం మేరకు దాడులు చేసి రూ. 37,100 విలువైన మద్యం బాటిళ్లను పట్టుకుని ఎస్సై దేవేందర్‌కు అప్పగించినట్లు తెలిపారు.

జీవన్‌గౌడ్ | ఖయ్యుమి | రమేశ్‌బాబు | లాడే రమేశ్

వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ల అధ్యక్షులుగా జీవన్‌గౌడ్, రమేశ్‌బాబు

ప్రధాన కార్యదర్శులుగా ముదస్సిర్, రమేశ్

వరంగల్ లీగల్, మార్చి 28 : హోరాహోరీగా జరిగిన వరంగల్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా తీగల జీవన్‌గౌడ్ విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ ముదస్సిర్ అహ్మద్ ఖయ్యామి గెలుపొందారు. ఉపాధ్యక్షుడిగా సుదర్శన్, మహిళా సంయుక్త కార్యదర్శిగా గోపికారాణి, క్రీడా సాంస్కృతిక కార్యదర్శిగా వెంకటరమణ, గ్రంథాలయ కార్యదర్శిగా మురళీకుమార్, సీనియర్ కార్యవర్గ సభ్యుడిగా రాజేందర్ ఎన్నికయ్యారు. అలాగే, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది మాతంగి రమేశ్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా లాడే రమేశ్ గెలుపొందారు. ఉపాధ్యక్షుడిగా రవీందర్, మహిళా కార్యదర్శిగా స్వప్న, సాంస్కృతిక కార్యదర్శిగా చిరంజీవి, కోశాధికారిగా సదానందం, కార్యవర్గ సభ్యులుగా రుత్విక్, సుహాస్, అనిల్, అచ్యుత్ ఎన్నికయ్యారు.

నర్సంపేట అధ్యక్షుడిగా పుట్టపాక రవి

నర్సంపేట : నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పుట్టపాక రవి, ఉపాధ్యక్షుడిగా కొంగరి రాజు, ప్రధాన కార్యదర్శిగా ఎస్ కిరణ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ తెలిపారు. రవిని సభ్యులు, న్యాయవాదులు సన్మానించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కేయూ మాజీ వీసీ వెంకటరత్నం

వాణిజ్య అభివృద్ధిలో సాంకేతిక తోడ్పాటు

కేయూ మాజీ వీసీ వెంకటరత్నం

హనుమకొండ, మార్చి 28 : వాణిజ్య అభివృద్ధిలో సాంకేతిక విజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని, సాంకేతిక విప్లవం ప్రపంచ రూపురేఖలను మార్చి వేసిందని కేయూ మాజీ వీసీ వెంకటరత్నం అన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 'ఫినిటెక్ రెవల్యూషన్' అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సు ముగింపు సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెక్నాలజీ అభివృద్ధితో కొనుగోలు విధానం పూర్తిగా ఆన్‌లైన్‌లోనే జరుగుతుందన్నారు. కేయూ మాజీ రిజిస్ట్రార్ సాయిలు మాట్లాడుతూ.. కొవిడ్ తర్వాత వర్చువల్ సెమినార్లు నిర్వహించడం పరిపాటిగా మారిందన్నారు. యూజీసీ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే భారతదేశం ఐదో ఆర్థిక శక్తిగా ఎదగడానికి టెక్నాలజీ కారణమన్నారు. 2030 నాటికి పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో బిజినెస్ కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సెమినార్ డైరెక్టర్ కనకయ్య, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్లు రాజిరెడ్డి, సక్రియ, కృష్ణమాచారి, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి ప్రసంగించగా, ప్రొఫెసర్లు కృష్ణారెడ్డి, రాజేందర్, అమరవేణి, ప్రగతి, సాయిచరణ్ పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ దాడులు

ఎల్కతుర్తి, మార్చి 28 : ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న దృష్ట్యా మండలంలోని పలు గ్రామాల్లో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ అధికారులు, పోలీసులు దాడులు నిర్వహిస్తున్నారు. మండలంలోని ఆరెపల్లి గ్రామంలో బుధవారం రాత్రి బెల్ట్‌షాపులో తనిఖీలు చేసి రూ. 10,800 విలువైన మద్యం పట్టుకుని, షాపు నిర్వాహకుడు ఎలిగేటి రమేశ్‌పై కేసు నమోదు చేశారు. అలాగే గురువారం ఉదయం నుంచి దామెరలోని బెల్ట్‌షాపులపై దాడులు చేసి రూ.30వేల విలువైన మద్యం సీజ్ చేసి నిర్వాహకులు భాస్కర్, రాజిరెడ్డిపై కేసు నమోదు చేశారు. అలాగే కేశవాపూర్ గ్రామంలో బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న మోడం శ్రీనివాస్, సయ్యద్ చాంద్ షాపుల్లో రూ. 25వేల మద్యం పట్టుకున్నారు. గోపాల్‌పూర్‌లో రూ. 4వేల మద్యం పట్టుకొని కంచర్ల కమలాకర్‌పై కేసు నమోదు చేశారు. దాడుల్లో ఎస్సై గోదారి రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ఉప్పరపల్లి విద్యార్థి ప్రతిభ

చెన్నారావుపేట, మార్చి 28: ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాల్లో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆన్‌లైన్ వేదికగా నిర్వహించిన నినాదాల పోటీల్లో మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన వెలిదె ఆకాశ్ రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించాడని గురువారం లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలీ రాజు, హెచ్ఎం జయ తెలిపారు. ఆకాశ్ రూ. 4 వేల నగదు, ప్రశంసా పత్రం అందుకోనున్నట్లు చెప్పారు. ఆకాశ్‌తో పాటు గైడ్ టీచర్ మమతను డీఈవో వాసంతి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'టెట్ ఫీజు తగ్గించాలి'

చెన్నారావుపేట, మార్చి 28: టెట్ ఫీజును వెంటనే తగ్గించాలని ఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేశ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం టెట్ ఫీజును అధికంగా పెంచడంతో నిరుద్యోగులపై పెను భారం పడుతున్నదన్నారు. గత ప్రభుత్వం ఒక పేపర్ రాస్తే రూ. 200, రెండు కలిపి రాస్తే రూ. 400 ఫీజు వసూలు చేసిందని గుర్తు చేశారు. ఒక్క పేపర్‌కు రూ. 1000, రెండు పేపర్లకు రూ. 2000 వసూలు చేయడం సరికాదన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి అనుమతివ్వాలి

ఏసీపీకి తెలంగాణ ఉద్యమకారుల వినతి

హనుమకొండ, మార్చి 28 : తెలంగాణ ఉద్యమకారులు హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డిని గురువారం కలిశారు. వరంగల్ ఉమ్మడి జిల్లా తెలంగాణ ఉద్యమకారులతో ఏప్రిల్ 8వ తేదీన బాలసముద్రంలోని జయశంకర్ స్మృతివనం (ఏకశిలా పార్కు)లో ఆత్మీయ సమ్మేళనం, ఏప్రిల్ 2న కేయూలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థుల ఎంపిక – తెలంగాణ ఉద్యమకారుల ఆవశ్యకత' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుకునేందుకు